

నేటి నుంచి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణా తరగతులు శనివారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.చందు, బి.హరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం రూరల్ మండలం చింతాడ రోడ్డులోని జి.ఎల్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న తరగతులకు రాష్ట్ర నలుమూలల నుంచి వందలాది మంది విద్యార్థులు, విద్యార్థినులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, వైజ్ఞానిక అంశాలపై నిష్ణాతులైన పలువురు బోధించనున్నారు. ఈ తరగతులు ఈనెల 16వ తేదీ వరకు జరగనున్నాయి.

కేంద్రమంత్రి పదవి ఖాయం!

- ఎంపీ రామ్మోహన్ నాయుడుకి కలిసొస్తున్న సమీకరణాలు
- రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించిన ఎంపీగా రికార్డు
- రాష్ట్ర సమస్యలపై లోక్‌సభలో బలమైన వాణి వినిపించిన వైనం
- పార్టీకి అత్యంత విధేయునిగా గుర్తింపు

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి రాష్ట్రంలో అధిక స్థానాలు రావడంతో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాలు కొలువుదీరేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇప్పటికే ఎన్‌డిఎ తరుపున ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఈనెల తొమ్మిదో తేదీన ప్రమాణ స్వీకారానికి సిద్ధమవుతున్నారు. రాష్ట్రంలోనూ ఈనెల 12వ తేదీన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ క్రమంలోనే ఎవరికి కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కుతుంది?, రాష్ట్ర కేబినెట్‌లోకి ఎవరిని తీసుకుంటారనే చర్చలు జోరందుకున్నాయి. సీట్ల పరంగా చూస్తే ఎన్‌డిఎలో బిజెపి తర్వాత టిడిపి రెండో స్థానంలో ఉండడంతో, కేంద్ర మంత్రి పదవులపై పలు డిమాండ్లు పెట్టినట్లు ప్రచారం సాగుతోంది. కనీసం రెండు, మూడు దక్కే అవకాశాలు ఉండవచ్చని టిడిపి నేతలు చెప్తున్నారు. టిడిపికి దక్కే పదవుల్లో కేంద్ర మంత్రి అయ్యే యోగం ఎవరికి దక్కుతుందనే చర్చ ప్రస్తుతం సాగుతోంది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి



కేంద్ర కేబినెట్‌లో టిడిపి వాటా కింద దక్కే మంత్రి పదవుల్లో రాష్ట్ర ఎంపీల్లో ఎవరిని వరించనున్నాయన్న చర్చ ప్రధానంగా సాగుతోంది. ఈసారి ఎంపీ రామ్మోహన్ నాయుడుకి కేంద్ర మంత్రి పదవి రావచ్చని టిడిపి నాయకులు ఆశిస్తున్నారు. ఇందుకు అనేక కారణాలను ఉదహరిస్తున్నారు. యువత, సామాజిక తరగతి, పార్టీ విధేయత వంటి సమీకరణాల పరంగా తమ నేతకు పదవి వరిస్తుందని వారు బలంగా విశ్వసిస్తున్నారు. ఢిల్లీలో పార్టీపరంగా తనదైన పాత్ర పోషించారని గుర్తు చేస్తున్నారు. గత లోక్‌సభలో వైసిపి ఎంపీలను ధీటుగా ఎదుర్కొని పార్టీ వాణిని బలంగా వినిపించారని చెప్తున్నారు. లోక్‌సభలో రాష్ట్ర సమస్యలను వినిపించడంలో బాగా పనిచేశారన్న గుర్తింపు అధిష్టానం దృష్టిలో ఉందని అంటున్నారు.

పార్టీ విధేయునిగా గుర్తింపు

ప్రస్తుతం టిడిపి నుంచి ఎంపికైన వారిలో రామ్మోహన్ నాయుడు ఒక్కరే ఉన్నారు. మిగిలిన వారిలో సీనియర్లు ఉన్నా, వైసిపి నుంచి పార్టీలో చేరి గెలుపొందడం రామ్మోహన్ నాయుడుకి కలిసొచ్చిన అంశంగా ఉంది. దీంతోపాటు యువత, బిసి కోటాలోనూ ఆయనకే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. వీటితో పాటు పార్టీపై విధేయత ఆయనకు సానుకూల అంశంగా ఉందన్న చర్చ నడుస్తోంది. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, లోకేష్‌కు అత్యంత నమ్మకస్తునిగా ఉండడం మరో సానుకూలంగా అంశంగా ఉంది. ఈ కారణాల దృష్ట్యా రామ్మోహన్ నాయుడుకి కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కవచ్చని టిడిపిలో జోరుగా చర్చ సాగుతోంది.

అచ్చెన్నలో గుబులు

ఎంపీ రామ్మోహన్ నాయుడుకి కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కే అవకాశాలు ఉండవచ్చన్న ప్రచారంతో ఆయన బాబాయ్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడులో గుబులు రేగుతోంది. రామ్మోహన్‌నాయుడుని కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకుంటే రాష్ట్ర కేబినెట్‌లో తన అవకాశాలు దెబ్బతినే పరిస్థితి ఉందన్న ఆందోళన ఆయన్ను వెంటాడుతున్నట్లు అనుచరుల ద్వారా తెలిసింది. జిల్లాలో ఒకే కుటుంబం నుంచి ఇద్దరికి మంత్రి పదవులు ఇచ్చే పరిస్థితి ఉండకపోవచ్చని టిడిపికి చెందిన ఇద్దరు ముఖ్యనేతలు అభిప్రాయపడ్డారు.

ఒకరికే అవకాశం!

సామాజిక తరగతుల సమీకరణాల నేపథ్యంలో ఇద్దరిలో ఒకరికే అవకాశం దక్కవచ్చని పార్టీ అంతర్గత చర్చల్లో సాగుతోంది. మరోవైపు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తొలుత పార్టీ బాధ్యతలను చూస్తానని చెప్పినా, ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకోవాలని చంద్రబాబు నిర్ణయించడమూ అచ్చెన్న అవకాశాలను మరింత గండికొట్టే అవకాశాలు ఉన్నాయన్న చర్చ నడుస్తోంది. రాష్ట్రంలో పార్టీ పూర్తిస్థాయి బాధ్యతలు చూడాలని మళ్లీ అచ్చెన్నాయుడికే అప్పగించే అవకాశాలు లేకపోలేదని చర్చ సాగుతోంది. కింజరాపు కుటుంబంలో ఎవరిని ఏ కేబినెట్‌లోకి తీసుకుంటారని తెలుసుకునేందుకు మరికొద్ది రోజులు నిరీక్షించాల్సిందే.

మంత్రి రేసులో శిరీష

- బిసి, మహిళా కోటాలో ఛాన్స్ ఉండొచ్చని ప్రచారం
- కక్షసాధింపులకు ఎదురొడ్డి నిలిచిన వైనం

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి



రాష్ట్రంలో టిడిపి కూటమి తరుపున ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఈనెల 12వ తేదీన ప్రమాణ స్వీకారం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రమాణ స్వీకారం తర్వాత మంత్రివర్గం ఏర్పాటయ్యే అవకాశం ఉండడంతో కేబినెట్‌లో ఎవరికి అవకాశాలు దక్కుతాయనే చర్చ విస్తృతంగా సాగుతోంది. మంత్రివర్గం కూర్పుపై ఇంకా ఎటువంటి నిర్ణయాలు తీసుకోకపోయినా జిల్లాకు చెందిన పలువురు నేతలు భారీగానే ఆశలు పెట్టుకున్నారు. వారిలో ప్రధానంగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, కూన రవికుమార్‌తో పాటు మహిళా కోటాలో గౌతు శిరీష పేరు ప్రధానంగా వినిపిస్తోంది. బిసి మహిళా కోటాలో ఆమెకు మంత్రి పదవి దక్కే అవకాశాలు లేకపోలేదనే చర్చ నడుస్తోంది. టిడిపి ప్రతినిధిగా పార్టీ వాణిని పలు చర్చల్లో బలంగా వినిపించడం ఆమెకు సానుకూల అంశంగా ఉంది. రాజకీయ కుటుంబ నేపథ్యమూ ఆమెకు కలిసి రావచ్చన్న చర్చ నడుస్తోంది. ఇదీగాక మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అరాచకాలపై ఎదురొడ్డి పోరాడడంలో మహిళగా తెగువ చూపారనే పేరు దక్కించుకున్నారు. తనపై, కార్యకర్తలపై కేసులు, కక్షసాధింపులకు పాల్పడినా వారి వెన్నంటి ఉండి కేడర్‌ను కాపాడుకున్నారన్న పేరు అధిష్టానం దృష్టిలో ఉంది. జిల్లాలో సీనియర్లు మంత్రి పదవులు ఆశిస్తున్న తరుణంలో వివాదాలకు తావులేకుండా గౌతు శిరీషకు కేబినెట్‌లో బెర్తు కేటాయించే ఛాన్స్ ఉందన్న చర్చ జిల్లాలో సాగుతోంది.

విధ్వంసం, విద్వేషం సరికాదు

- ప్రమాణ స్వీకారం చేయలేదు అప్పుడే కక్షసాధింపులు, బెదిరింపులు
- ప్రజలు అవకాశమిచ్చారు... అభివృద్ధి చేయండి
- మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు



ధ్వంసం చేసిన చిత్రాలను చూపిస్తున్న అప్పలరాజు

ప్రజాశక్తి - పలాస

ఉద్దాన ప్రజల ఆరోగ్య ప్రదాయని అయిన వైఎస్ఆర్ కిడ్నీ ఆస్పత్రి శిలాఫలకం, వైఎస్ఆర్ ఫొటోతో ఉన్న బోర్డును టిడిపి నాయకులు ధ్వంసం చేయడం సరికాదని మాజీ మంత్రి, వైసిపి నాయకులు సీదిరి అప్పలరాజు అన్నారు. స్థానిక ప్రగతి భవన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కిడ్నీ రోగుల కోసం సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రికి ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేయడమే కాక పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశారని తెలిపారు. ఆ ఆస్పత్రిలో వైద్యుల్లేరని, సౌకర్యాల్లేవని టిడిపి నాయకులు దుష్ప్రచారం చేశారని చెప్పారు. అన్నీ ఉన్నాయో, లేదో వెళ్లి పరిశీలిస్తే తెలుస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ పైశాచికానందం పొందడాన్ని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఎన్నికల్లో గెలిచి మూడు రోజులైంది, ఇంకా ప్రమాణ స్వీకారమే కాలేదని అప్పుడే టిడిపి నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శిరీషకు ప్రజలు ఒక మంచి అవకాశం ఇచ్చారని దాన్ని ఆమె సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తూ పలాస అభివృద్ధి కోసం పనిచేయాలని సూచించారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఆడపిల్లను వేధిస్తున్నానని ఆరోపణలు చేశారని చెప్పారు. గత ఐదేళ్లలో తనపై అసత్య ఆరోపణలు చేశారని, వ్యక్తిగత దూషణలు చేసినా తట్టుకుని వచ్చానన్నారు. తనపై ఐదు కేసులున్నాయని, ఈ ఐదేళ్లలో శిరీషపై ఒక్క ఎఫ్ఐఆర్ అయినా నమోదైందా అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వంలో ఏదైనా తప్పు జరిగి ఉంటే తమపై కక్షసాధించాలని, కార్యకర్తలపై దాడులు, విధ్వంసాలు సరికాదన్నారు. రాష్ట్రంలో ఊహించని రీతిలో వైసిపి ఓటమిపాలైందని, తమలో లోపాలు ఉండి ఉండవచ్చని వాటిని సరిచేసుకుంటామన్నారు. తనకు ఓట్లు వేసిన ప్రజలకు, తన విజయం కోసం కష్టపడిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. వారికి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

ప్రజాశక్తి- పొందూరు

మండలంలోని రాపాకలో రామాలయం వీధిలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలను శుక్రవారం ఏర్పాటు చేశారు. దశాబ్దాల కిందట వేసిన విద్యుత్ స్తంభాలు పాడై, కూలేందుకు సిద్ధంగా ఉండడంతో గ్రామస్తులు విద్యుత్‌శాఖ ఎఇ దుర్గాప్రసాద్‌కు వినతిని అందజేశారు. విద్యుత్ స్తంభాలను మార్చాలంటూ కోరారు. దీనిపై స్పందించిన ఆయన పాత విద్యుత్ స్తంభాలను తొలగించి, కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. ఎటువంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందుగానే స్పందించడంతో గ్రామస్తులు విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న దానేటి శ్రీధర్

జనసేన బలోపేతానికి సమిష్టి కృషి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జనసేన పార్టీ జిల్లాలో బలోపేతానికి సమిష్టి కృషి చేద్దామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, ప్రచార కమిటీ ఉత్తరాంధ్ర సమన్వయ కమిటీ సభ్యులు డాక్టర్ దానేటి శ్రీధర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నగరంలోని ఒక హోటల్‌లో జనసేన వియోజత్సవ సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారానికి ప్రతి నియోజకవర్గం నుంచి బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దేశ రాజకీయాల్లోనే జనసేన సాధించిన విజయం ఓ చరిత్రని కొనియాడారు. పవన్ కళ్యాణ్ సాగించిన పోరాటం వల్లే కూటమి అభ్యర్థులు అత్యధిక మెజార్టీలు సాధించడానికి దోహదపడిందన్నారు. వైసిపి విముక్త ఆంధ్రప్రదేశ్ నినాదంతో ముందుకు సాగిన పవన్ విజయానికి కారణమయ్యారని తెలిపారు. 2029లో పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యమన్నారు. కూటమి విజయానికి అంకితభావంతో పనిచేసిన జన సైనికులు, వీర మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం జిల్లా, మండల, గ్రామ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. సభలో జనసేన నాయకులు దుర్యోధనరావు, బైపల్లి ఈశ్వరరావు, నియోజకవర్గ సమన్వయకర్తలు కోరాడ సర్వేశ్వరరావు, పేడాడ రామ్మోహనరావు, కణితి కిరణ్, దుర్గారావు, దాసరి రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి నుంచే ఉపాధి కల్పనకు రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నిరుద్యోగ యువతీ యువకులు జిల్లా ఉపాధి కార్యాలయానికి రాకుండానే ఇంటి వద్ద నుంచే ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని జిల్లా ఉపాధి కల్పన అధికారి కె.సుధ ఒక ప్రకటనలో తెలిపారు. employment.ap.gov.in వెబ్ పోర్టల్‌లో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్, రెన్యువల్, అదనపు విద్యార్హతలు నమోదు చేసుకొనేందుకు సౌలభ్యం ఉందని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఆపై విద్యార్హత పొందిన వారు, పదో తరగతి లోపు చదువుకున్న వారు తమ మొబైల్, ల్యాప్‌టాప్, వ్యక్తిగత కంప్యూటర్ ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. వెబ్ పోర్టల్‌లో ముందుగా లాగిన్ క్రియేట్ చేసుకుని తర్వాత ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత జిల్లా ఉపాధి కార్యాలయంలో దరఖాస్తును పరిశీలించి, ఆమోదం తెలిపిన తర్వాత వ్యక్తిగత మొబైల్ నంబరుకు మెసేజ్ వస్తుందని తెలిపారు. ఆ మెసేజ్ వచ్చిన తర్వాత దరఖాస్తుదారులు లాగిన్ అయి ఎంప్లాయిమెంట్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం ఎంప్లాయిమెంట్ కార్డు ఉన్న వారు వారి రెన్యువల్, అదనపు విద్యార్హతల నమోదును ఆన్‌లైన్‌లోనే చేసుకోవచ్చని పేర్కొన్నారు. వెబ్ పోర్టల్‌లో నమోదైన వారికి రాష్ట్రంలో ఎక్కడ జాబ్‌మేళా నిర్వహించినా సమాచారం వస్తుందని తెలిపారు. ఈ సౌకర్యాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ఇంద్రపుష్కరిణిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్

అరసవల్లి అభివృద్ధికి చర్యలు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి, శ్రీకూర్మం ఆలయాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం తొలిసారిగా అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామి ఆలయాన్ని శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆలయ మర్యాదలతో స్వాగతించారు. స్వామివారి సేవల అనంతరం అనివెట్టి మండపంలో ఆయనకు ఇఒ చంద్రశేఖర్ చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఆలయ పరిసరాలు, ఇంద్రపుష్కరిణి అభివృద్ధి పనులను పరిశీలించారు. తన నియోజకవర్గంలో ప్రఖ్యాతిగాంచిన అరసవల్లి, శ్రీకూర్మం ఉండడం అదృష్టమన్నారు. ఇంద్రపుష్కరిణి అభివృద్ధి పనులు వేగవంతం చేసి వచ్చే ఏడాది రథసప్తమికి పూర్తి చేస్తామన్నారు. అరసవల్లి మాస్టర్‌ప్లాన్ అమలు చేసేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

గొట్టాబ్యారేజీ గేట్ల మరమ్మతులకు చర్యలు

వంశధార ఎస్ఇ తిరుమలరావు

ప్రజాశక్తి- హిరమండలం

వంశధార గొట్టాబ్యారేజీ గేట్ల మరమ్మతులకు చర్యలు చేపడుతున్నట్లు వంశధార ఎస్ఇ డోల తిరుమలరావు తెలిపారు. గొట్టాబ్యారేజీ ఇఇ ప్రదీప్ కుమార్, డిఇఇ హరిప్రసాద్‌తో కలిసి కుడి, ఎడమ కాలువ గేట్లు, గొట్టాబ్యారేజీకి ఉన్న 22 గేట్లు, అత్యవసర గేట్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం రావడంతో వరద నీరు వచ్చే ప్రమాదమున్న దృష్ట్యా ఉన్నతాధికారులు బ్యారేజీ స్థితిగతులపై నివేదికను పంపాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. గేట్ల మరమ్మతులకు ప్రత్యేక టెండర్ల ద్వారా పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు చేస్తామని చెప్పారు. వరద నీటి ఉధృతికి గేట్లు సులువుగా పైకి లేపేందుకు, దించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ఈ ఏడాది వరద నీరు ప్రభావానికి ఇబ్బందుల్లేకుండా ఉండేందుకు కంట్రోల్‌రూమ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కుడి, ఎడమ కాలువల ద్వారా సుమారు రెండు లక్షల 40 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు వివరించారు. ఎడమ కాలువ ఎక్కువ మరమ్మతులకు గురవడం, ఈ కాలువను నిర్మించి 50 ఏళ్లు కావడంతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తాత్కాలిక మరమ్మతులకు కుడి, ఎడమ కాలువల పూడికతీత పనులకు సుమారు రూ.12.50 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. కార్యక్రమంలో వంశధార అధికారులు సురేష్‌బాబు, ధనుంజయ, సత్యనారాయణ, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) SRIKAKULAM
I.A. 16 / 2022 in I.P. 6 / 2021

Between:
Garikina Pushpalatha. ---Petitioner.
And: **Jogi Adinarayana & Others.** ---Respondents.

To,**12th Respondent :**
ARYAN_BHASKARA RAO @ BHASKAR, S/o. Sangameswara Rao, Employee in Fire Department, Nandala Street, Opp: Zilla Parishad, Srikakulam District. Cell. No.88975 84248.

పై నంబర్ పిటిషన్‌లో పిటీషనరు అయిన గరికిన పుష్పలత తనను Insolvent person గాDeclare చేయమని కోరుచూ పై నంబరు పిటీషను దాఖలు చేసి వున్నారు. సదరు పిటీషను లో మిమ్ములను 12వ రెస్పాండెంట్ గా చెర్పించమని కోరుచూ I.A.16/2022 నంబరుగా Order -1, Rule - 10 C.P.C, పిటిషను దాఖలు చేసి వున్నారు. సదరు పిటిషను మీ హాజరు నిమిత్తం **తే. 20-06-2024 దికి వాయిదా అయి వున్నది. కావున వాయిదా నాడు పగలు. 10-30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడమగునని యిందు మూలంగా తెలియ పరచడమైనది.

సూధా సూర్యారావు
కరణం అప్పలనాయుడు
పిటిషనరు తరపు అడ్వకేట్లు, శ్రీకాకుళం.

మహారాజశ్రీ శ్రీకాకుళం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు శ్రీకాకుళం.
E.P 2/2024 in O.S 39/2019

Between:
కంట వేణు, వగైరాలు - డిక్రీ హోల్డర్స్ ---DHRS
మరియు:
చిత్తజల్లు వెంకటనాగలక్ష్మి మనోరంజనమ్మ ---JDR
To,
చిత్తజల్లు వెంకటనాగలక్ష్మి మనోరంజనమ్మ, W/o లేటు కృష్ణమూర్తి, వయస్సు 68 సం।।, D.NO: 2-2-25/8 బొందిలిపురం, శ్రీకాకుళం టౌన్, జిల్లా,

పై నెంబరుకేసులో DHRS మీ పైన డిక్రీ ప్రకారం మిమ్ములను రిజిష్ట్ర క్రియచీటీ చేయించమని కోరుచూ పై నెంబరు అమలు పిటిషన్ దాఖలు చేసినందున ఇందు విషయమై మీకు గల ఆక్షేపణలు **తే 23-7-2024 దీన ఉదయము గం।।10.30 ని।। లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారా గాని తెలియపర్చుకోవలెను. లేని యెడల మీ పరోక్ష మందు **Expartee** తీర్మాణమ జరిపించడమగునని ఇందు మూలంగా తెలుసుకోవలెను.

గేదెల వాసుదేవరావు
పీస జయరామ్
న్యాయవాదులు,
శ్రీకాకుళం, సెల్:9440416616.

IN THE HONOURABLE COURT OF THE VIIth ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM
I A. 203/ 2021 in O.S. 61/2020

Between :- **Andhavarapu Govinda Rajulu.** ---Petitioner /Plaintiff.
And: **Angati Ashok Varma & Others** ---Respondents / Defendants
To.
2nd Respondent : Kuriti Usha Rani, Wife of Durga Rao, Door. No. 1-110, Main Road, GARA Village and Mandal, Srikakulam District.

పై నంబర్ దావాలో వాది అయిన అంధవరపు గోవిందరాజులు షెడ్యూలు దాఖలా ఆస్తి 1వ ప్రతివాది/ 1వ రెస్పాండెంట్ అయిన అంగటి అశోక్ వర్మ పై నంబరు దావాలో వాది పేరను వ్రాసి ఇచ్చిన క్రయ అగ్రిమెంట్ షరతులు ప్రకారం క్రయచీటి వ్రాసి రిజిస్టరు చెయ్యనందున సదరు అంగటి అశోక్ వర్మ పై specific performance మరియు యితర reliefs కొరకు పైకోర్టులో దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావా పెండింగ్ లో వుండగా మీరు సదరు దావా షెడ్యూల్ విషయమై సదరు అంగటి అశోక్ వర్మ తో లావాదేవీలు జరిపినందున మిమ్ములను పై దావాలో 2వ ప్రతివాదిగా చేరిపించమని కోరుచు పై పిటీషనరు పై దావాలో I.A 203/2021 నంబరు గా Order-I, Rule -10 C.P.C, పిటిషను దాఖలు చేసి వున్నారు. సదరు పిటిషను మీ హాజరు నిమిత్తం **తే. 01-07-2024 ది కి వాయిదా అయి వున్నది.** కావున వాయిదా నాడు **పగలు. 10-30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపరచు కోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడ మగునని యిందు మూలంగా తెలియ పరచడమైనది.

SUDHA SURYA RAO
KARANAM APPALANAIDU
Advocates, Srikakulam
NEELI AMARAVATHI,
Advocate: Visakhapatnam
Advocates for the Petitioner/ Plaintiff.

IN THE HON'BLE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE -CUM-EXCISE COURT AT SRIKAKULAM
O.S. 518/2023

Between :- **Panchireddy Appa Rao** ---Plaintiff
And :- **Ambati Suryanarayana and others** ---Defendants

NOTICE

To
D-1. Ambati Suryanarayana S/o lt. Appanna, cultivation, r/o D.No.3-52, Khazipeta Vill., Arasavilli PO & Panchayat, Srikakulam Dist.
D-4. Korlakota Sakuntala, w/o Prasada Rao & d/o late Santha Murty, household duties, r/o D.No.2-66, --rest-do--
D-5. Victor Harathi, w/o Sai Kumar & d/o late Santha Murty, household duties, r/o D.No.2-66, --rest-do--
D-6. G. Harini, w/o Yoganand & d/o late Santha Murty, household duties, r/o D.No.2-66, -rest-do-

Please take notice the above named plaintiff filed the above suit for declaration of his title over the suit schedule land and for grant of permanent injunction restraining you and other defendants from ever interfering with his peaceful possession and enjoyment over the suit schedule described land and the above suit is posted to **18-06-2024 at 10.30 AM** by the above Hon'ble Court, for your appearance in person or through an advocate and represent your case by filing your objections and written statement, failing which the matter will be heard and determined in your absence by treating you as ex-parte as per law.

// BY ORDER OF THE COURT //

CHAMALLA NAR SIMHA MURTHY
ADVOCATE FOR THE PLAINTIFF
MOBILE: 9440344929, SRIKAKULAM.

IN THE HON'BLE COURT OF III ADDITIONAL JUNIOR CIVIL JUDGE -CUM-EXCISE COURT AT SRIKAKULAM
I.A 301/2023 in O.S. 518/2023

Between :- **Panchireddy Appa Rao** ---Petitioner/Plaintiff
And :- **Ambati Suryanarayana and others** ---Respondents/Defendants

NOTICE

To
R-1. Ambati Suryanarayana S/o lt. Appanna, cultivation, r/o D.No.3-52, Khazipeta Vill., Arasavilli PO & Panchayat, Srikakulam Dist.
R-4. Korlakota Sakuntala, w/o Prasada Rao & d/o late Santha Murty, household duties, r/o D.No.2-66, --rest-do--
R-5. Victor Harathi, w/o Sai Kumar & d/o late Santha Murty, household duties, r/o D.No.2-66, --rest-do--
R-6. G. Harini, w/o Yoganand & d/o late Santha Murty, household duties, r/o D.No.2-66, -rest-do-

Please take notice the above named Petitioner/plaintiff filed the above petition for declaration of his title over the petition schedule land and for grant of permanent injunction restraining you and other defendants from ever interfering with his peaceful possession and enjoyment over the petition schedule described land and the above petition is posted to **18-06-2024 at 10.30 AM** by the above Hon'ble Court, for your appearance in person or through an advocate and represent your case by filing your objections and written statement, failing which the matter will be heard and determined in your absence by treating you as ex-parte as per law.

// BY ORDER OF THE COURT //

CHAMALLA NAR SIMHA MURTHY
ADVOCATE FOR THE PETITIONER
MOBILE: 9440344929, SRIKAKULAM.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, SRIKAKULAM
I.P. 10 /2024

Between:- **Dhupam Arun Kumar** ---Petitioner
And:- **Gaganam Samba Murthy and 5 others** ---Respondents
To,
1). Gaganam Samba Murthy, S/o late Parvatheesam ,Hindu, employee, residing at Yelamamchili Village of Visalhapatnam District.(A.P.)PIN.- 530 012
2) Vajjaparthi Satyam, S/o late Appa Rao, Hindu,, Tailor-cum-cloth Business,residing at Aska,near Santhi Shakti Bhavan, Ganjam District,(OdissaState) PIN-761110
3). Kondeti Mahesh, S/o Bhadrayya Swamy, Hindu, Tailor -cum-Cloth Business, residing in Kesinga Village, Kalahandhi, Districtin, Orissa state, PIN.:766001
4). MeegadaThaviti Swamy, S/o Samba Murthy, Tailor -cum-Cloth Business, residing in Bhavavi Patna Town m, DEWAN sahib Pada,Dist :Kalahandi, ((Odissa State)
5) Kondeti Narayana Swamy, S/o Nagirayya Swamy (late),Hindu, Tailor -cum-Cloth Business and Drama Artist, residing at Door No.14-1/5,Thamaspeta, of Vizianagaram Town and District .PIN:535 005
6). MajjiSuryanarayana, S/o Yelliah, Hindu, occupation cultivator , now residing at Door No.57-9-11/5 Gopalapatnam. Visakhapatnam Town and District .PIN-530 012

GENERAL NOTICE

Take notice that the above insolvency petition filed by the above named petitioner is posted for hearing at **10.30 AM on 24-06-2024** before the Hon'ble Principal Senior civil Judge's Court, Srikakulam and if you want to contest the matter, you may appear either in person or by a duly instructed pleader and if you fail to show cause , the matter will be decided in your absence.

JALLU THIRUPATHI RAO, B.A.,B.L.
ADVOCATE,
SRIKAKULAM, CEL 9440149525.



మాట్లాడుతున్న డాక్టర్ శ్రావ్య

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ప్రభుత్వ సర్వజనాసుపత్రి చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బగాది శ్రావ్య అన్నారు. శుక్రవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యాన నగరంలోని పెద్దరెల్లివీధి మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో వేసవి వినోద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హాజరై పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఆహారపు అలవాట్లు, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ప్రస్తుతం ఎక్కువమంది పిల్లల్లో సొంతంగా ఆలోచించే శక్తి సన్నగిల్లుతోందని, ఆరోగ్యంతో పాటు వ్యాయామం సక్రమంగా లేకపోవడమే ఇందుకు కారణమన్నారు. కార్యక్రమంలో వివిఎస్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో పాటు మానసిక ఉత్సాహాన్ని కలిగి ఉండాలన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డి. పార్వతీశం విద్యార్థులకు కథలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, పూర్వ ఉప విద్యాశాఖాధికారి కొత్తకోట అప్పారావు, పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆదినారాయణమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024- 25 సంవత్సరానికి అడ్మిషన్లు జూన్ 18 నుంచి ఆన్‌లైన్ ద్వారా జరుగుతాయని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాబిన్ కుమార్ పాత్రో తెలిపారు. అత్యంత ప్రతిభ కలిగిన అధ్యాపక బృందంతో ఉత్తమ విద్య అందిస్తున్న డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, సిబ్బంది అడ్మిషన్ల ప్రక్రియ నిమిత్తం పోస్టర్‌ను విడుదల చేశారు. కళాశాలలో ఈ క్రింది కోర్సుల్లో ఇంటర్ లేదా తత్సమాన పరీక్షలో పాసైన విద్యార్థులకు ప్రవేశాల కొరకు అర్హత ఉందన్నారు. బికామ్, హానర్స్ కంప్యూటర్ అప్లికేషన్, బిఎ పొలిటికల్ సైన్స్, బిఎ ఎకనామిక్స్, బిఎ ఒరియా, బిఎస్సి మేథమేటిక్స్, ఫిజిక్స్, బోటనీ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం శివకుమార్, దుర్యోధన దల్లై, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, రాజేంద్ర కుమార్ త్రిపాఠి, నిత్యానంద పట్నాయక్, సీతమ్మ, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

సినిమా షూటింగ్ సందడి

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

తెలుగు, ఒడిశా భాషలకు సంబంధించి ద్విభాషా చిత్రం మీరాజ్ చిత్రనిర్మాణం శర వేగంగా చేపడుతున్నట్లు నిర్మాత కె.సత్య భాస్కర్ తెలిపారు. శుక్రవారం అక్కుపల్లి శివసాగర్ తీరం, చుట్టు ప్రక్కల పరిసరాల్లో సినిమా యూనిట్ సభ్యుల సందడి నెలకొంది. గత వారం రోజులుగా సినిమా యూనిట్ సభ్యులు సన్నివేశాల చిత్రీకరణలో బిజీగా గడుపుతున్నారు. సముద్ర తీరంలో పర్యాటకుల కోసం నిర్మించిన షెడ్లలో హీరో, హీరోయిన్, విలన్‌పై పలు సన్నివేశాలు చిత్రీకరించారు. స్థానిక రంగస్థల సినీనటుడు డాక్టర్ కుమార్ నాయక్ ప్రతి నాయకుడుగా శక్తివంతమైన పాత్ర పోషిస్తున్నారు. నాయికా, నాయకులుగా దీపిక, చరణ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నట్లు చిత్ర దర్శకుడు, దర్శకుడు విష్ణుదేవ్ తెలిపారు. యాక్షన్, మిస్టరీ, డ్రామాతో తెరకెక్కుతున్న ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందని దర్శక, నిర్మాతలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతం సినిమా చిత్రీకరణకు అనుకూలంగా ఉందన్నారు. ప్రతిభావంతులైన స్థానిక కళాకారులకు అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ చిత్రం మేనేజర్‌గా తామాడ ప్రదీప్ వ్యవహరిస్తున్నారు.



శిరీషను సన్మానిస్తున్న జీడిపప్పు తయారీదారుల సంఘం నాయకులు

జీడి పరిశ్రమలను ఆదుకోవాలి

ప్రజాశక్తి- పలాస

జీడి పరిశ్రమలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ జీడిపప్పు తయారీదారుల సంఘం అధ్యక్షులు ఎం.ఫణిరాంబాబు కోరారు. పలాస టిడిపి కార్యాలయంలో శుక్రవారం నూతనంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన గౌతు శిరీషకు మర్యాదపూర్వకంగా కలిశారు. జీడి పరిశ్రమలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ముందుగా ఆమెకు దుశ్శాలువ కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 300 జీడి పరిశ్రమలున్నాయని వాటిలో లక్ష మంది కార్మికులు ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో జీడిపరిశ్రమలు సవాళ్లు ఎదుర్కొంటుందని, సాంకేతిక మద్దతు, మౌలిక సదుపాయాలు, ఇతరత్రా లేకపోవడంతో పరిశ్రమలు మూతపడే పరిస్థితికి దాపురిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి జీడిపరిశ్రమలను ఆదుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన శిరీష పరిశ్రమలకు తమవంతు సహకారం అందించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కార్యక్రమంలో పారిశ్రామిక వాడ క్యాష్యు అసోషియన్ అధ్యక్షులు మల్లా రామేశ్వరరావు, ఉపాధ్యక్షులు మల్లా కాంతారావు, సిహెచ్ శ్రీనివాసరావు, కుసుమంచి సుబ్బరాయుడు, పత్తి ముత్తుకుమరన్, టంకాల రవిశంకరుప్తా, శాసనపురి రమేష్, మల్లా శ్రీనివాసరావు, మురళి, తంగుడు హరిశంకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి- ఆమదాలవలస

ఎమ్మెల్యేగా విజయం సాధించిన కూన రవికుమార్‌కు అభినందనల వెల్లువ కొనసాగుతుంది. శుక్రవారం నగరంలోని శాంతినగర్ కాలనీలో ఆయన స్వగృహం వద్ద అభిమానులతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

పాతపట్నం: పాతపట్నం నియోజకవర్గం నూతన ఎమ్మెల్యేగా గెలిచిన మామిడి గోవిందరావుకు నియోజకవర్గంలోని ప్రజలు వచ్చి అభినందనలు తెలుపుతున్నారు. నియోజవర్గ టిడిపి వాణిజ్య విభాగ కన్వీనర్ బోయిన చంద్రమౌళి, స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ సిర్ల జోగారావు, కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్ఐ ఆయన స్వగ్రామం తామరలో గోవిందరావుకు అభినందనలు తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

శ్రీకాకుళం అర్బన్: పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని జనసేన నాయకులు, ప్రముఖ వైద్యులు దానేటి శ్రీధర్ పిలుపునిచ్చారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి శుక్రవారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో పచ్చదనాన్ని పెంపొందించడానికి ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు పాటు పడాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విద్యార్థులు గోపాల్, మోహన్, తరుణ్, రాజేష్, మణికంఠ, సాయి సంతోష్, జనసేన నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టారు

కవిటి: సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని, సంక్షేమంతో పాటు అభివృద్ధి పాలన కావాలనే రాష్ట్ర వ్యాప్తంగా కూటమి అభ్యర్థులు భారీ ఆధిక్యంతో గెలుపొందారని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లోల్ల రాజేష్ అన్నారు. గురువారం రాత్రి తనను కలిసేందుకు వచ్చిన జన సైనికులతో ఆయన మాట్లాడారు. పార్టీ విజయంలో కృషి చేసిన ప్రతి జన సైనికునికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఇచ్చాపురం నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన బెందాలం అశోక్‌కు, జిల్లా వ్యాప్తంగా కూటమి తరఫున గెలుపొందిన అభ్యర్థులకు రాజేష్ శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు



శ్రీకాకుళం అర్బన్ : బహుమతులతో చిన్నారులు



నందిగాం : బహుమతులు అందిస్తున్న హెచ్‌ఎం, గ్రంథాలయాధికారి

శ్రీకాకుళం అర్బన్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గడచిన 10 రోజుల పాటు నిర్వహించిన వేసవి శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం గ్రంథాలయ ఆడిటోరియంలో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా కాశీపట్నం సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న విజ్ఞాన శిబిరాలతో విద్యార్థులకు మనోవికాసం వృద్ధి చెందుతుందన్నారు. ఖాళీ సమయంలో విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం అలవర్చు కోవడం ద్వారా జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవచ్చన్నారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుర్రి కుమార్ రాజా మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను తప్పకుండా వినియోగించుకుని సమాజంలో మంచి క్రమశిక్షణ గల పౌరులుగా ఎదగాల న్నారు. డిప్యూటీ లైబ్రేరియన్ వివిజిఎస్ శంకరరావు మాట్లాడుతూ గ్రంథాలయానికి వచ్చి కొంత సమయం గడపడం వలన పోటీ పరీక్షల్లో విజయాన్ని సొంతం చేసు కోవచ్చన్నారు. వేసవి శిక్షణా శిబిరంలో నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. రిసోర్స్‌పర్సన్స్‌గా కృష్ణారావు, శ్రీనివాసరావు, ఈశ్వరరావు వ్యవహరించారు. అసిస్టెంట్ లైబ్రేరియన్ భాస్కరరాజా, ప్రత్యూష, రామ్మోహన్, గణేష్ పాల్గొన్నారు.

నందిగాం: స్థానిక శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం గ్రంథాలయాధికారి ఎస్. ఉదయ్ కిరణ్ సమక్షంలో జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్నగుల హరి బాబు, ఉపాధ్యాయులు కుమార్ స్వామి హాజరై విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రంథాలయ సహాయకులు కె. రాములమ్మ, స్థానికులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నౌపడ: నౌపడ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాల ముగింపు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన నౌపడ ఆయుష్ వైద్యురాలు ఫణి మాధవి వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా నిర్వహించిన ఆటలు, వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధి కారిణి బి. రూపావతి, సహాయకులు ప్రసాద్, పాఠకులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో భాగంగా ఎంఇఒ ఎస్.దేవేంద్రరావు వివిధ పోటీల్లో గెలుపొందిన పాఠకులకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రంథాలయాధికారి ఆర్.అనురాధ,



నౌపడ : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ ఫణి మాధవి



మెళియాపుట్టి : బహుమతులు అందజేస్తున్న ఎంఇఒ దేవేంద్రరావు

నలందా పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ఎస్ ప్రతాప్, శారద, మోహిని, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాతపట్నం: స్థానిక గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు ముగింపు కార్యక్రమానికి సూపరింటిండెంట్ డాక్టర్ జి.వేణుగోపాలరావు, విశ్రాంత ఎంపిడిఒ ఎస్. చిరంజీవిలు, ఎపిజివిబి బ్యాంకు విశ్రాంత మేనేజర్ ఎం. బాబురావు, రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధినేత పారసిల్లి రామరాజు పాల్గొని పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. గ్రంథాల యాధికారి కాళ్ల రాజు, రిసోర్స్ పర్సన్లు ఆనందరావు, బి.ఎనర్జీ పాల్గొన్నారు.



లావేరు : తోటయ్యదొరను సన్మానిస్తున్న యువకులు

టిడిపి నాయకులకు అభినందనలు

లావేరు: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కూటమి అభ్యర్థులుగా ఎచ్చెర్ల ఎమ్మెల్యేగా నడుకుదుటి ఈశ్వరరావు, విజయనగరం ఎంపీగా కలిశెట్టి అప్పలనాయుడులు భారీ మెజారిటీతో గెలిపొందటం ఎన్నికల్లో మంచి విజయం సాధించటంలో మండలంలో కీలక భూమిక పోషించిన టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, ఎచ్చెర్ల మాజీ ఎఎంసి చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొరలను లావేరు దళితవాడకు చెందిన యువత కరిమేరకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ఎన్నికల్లో యువత కష్టపడి పనిచేశారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్‌లో పార్టీ అభి వృద్ధికి కష్టపడి పనిచేయాలన్నారు. డి.నాగరాజు, ఎస్.శివ, ఎన్.గోవింద, గణేష్, అప్పన్న, రమణ ఉన్నారు.

పొందూరు: సార్వత్రిక ఎన్నికలలో టిడిపి విజయం సాధించడంతో టిడిపి జిల్లా కార్యదర్శి, స్థానిక నాయకులు సీపాన శ్రీరంగనాయకులకు గోకర్ణపల్లి సచివాలయం సిబ్బంది శుక్రవారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను సచివాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈయనతో పాటు సీపాన చక్రధరరావు ఉన్నారు.



పొందూరు : శ్రీరంగనాయకులను అభినందిస్తున్న సచివాలయ సిబ్బంది

కవితల పోటీల్లో 'కుప్పిలి'కి ప్రథమ బహుమతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

కెనడాకు చెందిన 'కవితా వేదిక' సంస్థ ఈ ఏడాది మార్చిలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన జాతీయ స్థాయి కవితల పోటీల్లో పట్టణానికి చెందిన కవి కుప్పిలి వెంకట రాజారావు రచించిన 'అనురాగం అస్తమిస్తున్న వేళ' అనే కవితకు ప్రథమ బహుమతి లభించినట్లు సంస్థ నిర్వాహకులు నవీన్ చంద్ర మెయిల్ ద్వారా సమాచారం పంపారు. ఈ నెలలో జరిగే జూమ్ సమావేశంలో రాజారావు కవితా పఠనం, పురస్కారం కూడా ఆన్‌లైన్‌లో అందజేస్తారు. కె.వి.రాజారావు కవితా పఠనం యూట్యూబ్ ద్వారా ప్రసారం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మిఠాయిల పంపిణీ

ఆమదాలవలస: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అఖండ విజయంతో పాటు నియోజకవర్గంలో కూన రవికుమార్ అత్యధిక మెజార్టీ సాధించడంతో టిడిపి శ్రేణులు ఇంటింటికి వెళ్లి మిఠాయిలు పంపిణీ చేశారు. గురువారం పట్టణంలోని 16వ వార్డు డాబాలవారి వీధి, శివన్నారాయణ క్వార్టర్స్, కూరగాయల మార్కెట్ వీధిలో టిడిపి మాజీ కౌన్సిలర్ గుడ్ల రాజ్యలక్ష్మి, దుర్గాప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు విజయోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఉన్న 540 ఇళ్లకు మిఠాయిల బాక్సును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపికి ఘనవిజయాన్ని అందించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శిల్లా గురునాథరావు, పెళ్లూరి రవికుమార్, పొట్నూరు హరి భాస్కరరావు, పాండు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించాలి

బూర్జ: ఫీల్డ్ అసిస్టెంట్‌ని నియమించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాపు సింహాచలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలం కంట్లాం పంచాయతీ లచ్చయ్యపేటలో ఉపాధి పని ప్రదేశాన్ని సందర్శించారు. లచ్చయ్యపేటకు ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియమించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మేట్లును కూడా నియామకం చేపట్ట లేదని, టెక్నికల్ అసిస్టెంట్ ఇన్‌ఛార్జిగా అక్కడ పనులు జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి వెంటనే ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు మేట్లును నియమించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు గంగరాపు ఈశ్వరమ్మ, సైరిగాపు వెంకటరావు, కొంచాడ సీతం నాయుడు, దాసరి మల్లమ్మ, దాసరి నాగమ్మ, కె.రామారావు, సిహెచ్ త్రినాధరావు, గిరడ వెంకటరావు, జి.నాగరాజు, గిరడ రంగమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సింహాచలం

విత్తనాలకు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి- పోలాకి

రైతులు ఖరీఫ్ సీజన్‌లో తమకు కావాల్సిన వరి విత్తనాలు కొరకు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఎఒ చిరంజీవి తెలిపారు. శుక్రువారం గొల్లలవలస రైతు భరోసా కేంద్రంలో పేర్ల నమోదుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ భూమి విస్తీర్ణం బట్టి ఏ రకమైన విత్తనాలు కావాలనేది రైతు భరోసా కేంద్రంలో విలేజ్ వ్యవసాయ అసిస్టెంట్‌కు తెలియజేసి తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది రైతులు ఆధార్ నెంబర్ భూమి రికార్డులకు లింక్ అయి ఉంటేనే విత్తనాలు పంపిణీ జరుగుతుందన్నారు. ఎంటియు 1061, 1064, 1121, 1224, ఆర్‌జిఎల్ 2537 తదితర రకాలపై ఒక్కొక్క కేజీపై రూ.10 రాయితీ ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పంచిరెడ్డి సింహాచలం, పంగ సత్యం, పాలకుండ తాత బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలాకి : రైతుల పేర్లు నమోదు చేస్తున్న అధికారులు

ఇచ్ఛాపురం: మండలంలోని ఖరీఫ్ విత్తనాల పంపిణీ కోసం అన్ని ఆర్‌బికెల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైందని, విత్తనాలపై రైతుల్లో అవగాహన కల్పిస్తూ బిర్లంగి ఆర్‌బికెలో రైతులతో వ్యవసాయాధికారి టి.భార్గవి సమావేశం నిర్వహించా రు. 5 రకాల విత్తనాలు రైతులకు అందుబటులో ఉంటాయన్నారు. ఇంద్ర, అమర, స్వర్ణ మసూరు, సాంబ మసూరు, శ్రీకాకుళం సన్నాలు సప్లై చేయనున్నారు. ఇప్పటికే రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందించామన్నారు. రైతులు ఖరీఫ్ విత్తనాలకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఎఒ సూచించారు. సమావేశంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



నందిగాం: నవధాన్యాల సాగుపై వివరిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

నవధాన్యాల సాగుతో లాభాలు

ప్రజాశక్తి- లావేరు

నవధాన్యాల సాగుతో రైతులకు అధిక లాభాలు సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయం ఎన్ఎఫ్ఎ శివకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని బెజ్జిపురంలో నవ ధాన్యాలు సాగు నేల తల్లి బాగు కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. నవధాన్యలు సాగుతో భూమి ఆరోగ్యంగా ఉండి పలు పోషకాలు తయారు అవుతాయన్నారు. మినుములు, పెసలు, కందులు, ఉలవలు, బొబ్బర్లు, తోటకూర, గోంగూర, పాలకూర, కట్టే జనుము, జీలుగు తదితర ఐదు జాతులు తీసుకుని 30 రకాల విత్తనాలు భూమిలో 10 నుంచి 12 కేజీలు వేసి 45 రోజుల తర్వాత కలియ దున్నడం ద్వారా మొక్కలు వేర్లు, పోషకాలు ప్రధాన పంటకు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీ కృష్ణ, శివకృష్ణ, అప్పారావు, రాంబాబు, సోమశేఖర్ ఉన్నారు.

నందిగాం: మండల మహిళా సమాఖ్య ఎఫ్‌పిఒ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది టెక్నికల్ సపోర్టుతో భూ సంరక్షణ కొరకు రైతు ఖర్చు తగ్గించడం కోసం భూముల్లో సూక్ష్మ బ్యాక్టీరియా వృద్ధి చెంది భూమికి కావాల్సిన పోషకాలు అందించుటకు ఎఫ్‌బిఒ ఆర్థికసాయంతో 30 రకాల విత్తనాలతో నవధాన్యాల కిట్లు తయారు చేసి అందించారు. కార్యక్రమంలో ఎడిషనల్ డిపిఎం ధనుంజయ్, ఎన్ఎఫ్ బాబాజీ, గోవిందు రెడ్డి, ఎపిఎం పి. జాంబవతి, ఎఫ్‌పిఒ ప్రతినిధులు, సిసిలు, అకౌంటెంట్, విఒఎలు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాతలు పాతతరం నాయకులు



శ్రీకాకుళం అర్బన్ : నివాళ్లర్పిస్తున్న శంకర్



టెక్కలి : విగ్రహాలకు పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

శ్రీకాకుళం అర్బన్: స్ఫూర్తి ప్రదాతలు పాతతరం నాయకులని, వారిని నిరంతరం స్మరించుకుంటూ గతం కంటే మెరుగైన అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. శుక్రవారం నగరంలో ఏడు రోడ్ల కూడలివద్ద ఉన్న వివిధ నాయకుల విగ్రహాల వద్ద పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. దివంగత నాయకులు బొడ్డేపల్లి రాజ గోపాలరావు, కింజరాపు ఎర్రన్నాయుడు, గొర్లె శ్రీరాములు నాయుడు, అందవరపు వరహ నర్సింహంతో పాటు టిడిపి వ్యస్థాపకులు స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహాలను శుద్ధి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పైడిశెట్టి జయంతి, వరం తనయులు అందవరపు ప్రసాద్, సంతోష్, నగర టిడిపి అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ పాల్గొన్నారు. అలాగే అన్నా క్యాంటిన్‌ను గడచిన 415 రోజులుగా నిర్వహిస్తున్న ఆయన కొనసాగింపుగా ఎన్నికల అనంతరం పున:ప్రారంభించారు. పేదవాడికి అన్నం పెట్టాలన్న చంద్రబాబు ఆలోచనకు గత ప్రభుత్వం తూట్లు పొడిచిందని, దీంతో అన్నాక్యాంటిన్లు మూత పడ్డాయన్నారు.

టెక్కలి: మండల టిడిపి నాయకులు విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని కింజరాపు ఎర్రంనాయుడు పార్క్‌లో ఉన్న ఎర్రంనాయుడు, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పాలాభిషేకాన్ని చేపట్టారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి, కార్యదర్శి పోలాకి షణ్ముఖరావు, మామిడి రాము, హనుమంతు రామకృష్ణ, చాపర గణపతి, రెయ్యి ప్రీటిష్, వెంకట్ రెడ్డి, దల్లి ప్రసాద్ రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కిరణ్ కుమార్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురానికి సముచిత స్థానం దక్కేనా?

కవిటి: సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. అధికార పార్టీ వైసిపిని ఓడించి కూటమికి పట్టం కట్టారు ఆంధ్రప్రదేశ్ ఓటర్లు. అందులో భాగంగా ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా పోటీ చేసిన బెందాళం అశోక్ మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టారు. 1982లో టిడిపి ఆవిర్భావం నుంచి ఒక్క 2004లో ఎన్నికల్లో తప్పించి మిగతా అన్ని ఎన్నికల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలు టిడిపికి పట్టంకట్టారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు 40వేల ఓట్ల మెజారిటీతో టిడిపి అభ్యర్థి అశోక్‌కు విజయం వరించింది. దీంతో నియోజకవర్గ ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా కూడా ప్రస్తుతం ఓ ఆసక్తికరమైన చర్చ జరుగు తోంది. ఎమ్మెల్యే అశోక్‌కు ఈసారి సముచిత స్థానం కల్పించి మంత్రివర్గంలోకి తీసుకుంటారనేది దాని సారాంశం. గత పదేళ్లుగా ఇచ్ఛాపురం ఎమ్మెల్యేగా కొనసాగుతున్న అశోక్ అధికారంలో ఉన్నప్పుడు నియోజక వర్గ అభివృద్ధికి అహరం శ్రమించారు. 2019లో వైసిపి ప్రభంజనాన్ని తట్టుకుని ఏడువేల పైచిలుకు మెజారిటీతో విజయం సాధించి నియోజకవర్గంలో పట్టు నిలుపుకున్నారు. గత ఐదేళ్లుగా అధికారంలో లేకపోయినా నిరంతరం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ జిల్లాలో అధికార పార్టీ సాగించిన ఎన్నో అక్రమాలు, అన్యాయాలకు అడ్డుగా నిలిచారు. ముఖ్యంగా పలాస నియోజకవర్గంలో గౌతు శిరీషపై అధికారపార్టీ సాగించిన దౌర్జన్యకాండకు ఎమ్మెల్యే అశోక్ ఎదురెళ్లి నిల్చొన్నారు. అసెంబ్లీలో కూడా అధికార పార్టీ నాయకులను ధీటుగా ఎదుర్కొన్నారు. దీంతో చంద్రబాబు నాయుడు, లోకేష్‌తో పాటు యావత్ టిడిపి శ్రేణుల అభిమానాన్ని చూరగొన్నారు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వంలో మొదటిసారి గెలిచిన సీదరి అప్పల రాజుకు మంత్రి పదవి లభించింది. మత్స్యకార వర్గానికి చెందినవారు కావడం, వైద్య వృత్తిలో ఉండడం అప్పట్లో సీదరికి కలిసివచ్చిన అంశాలు. ఆ విధంగా చూసినా బెందాలం అశోక్ కూడా వైద్య వృత్తి నుంచి వచ్చినవారే కాకుండా నియోజకవర్గంలో ఒక బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. అన్నింటికంటే మిన్నగా రాష్ట్రంలో ఉన్న ఎమ్మెల్యేల్లో ప్రోటోకాల్ లేకుండా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్న ఎమ్మెల్యేగా అశోక్ పేరుపొందారు. ఇలా ప్రజా నాయకుడిగా పేరుతెచ్చుకున్న వారికి పదవి లభిస్తే ఆ పదవికే వన్నెతెస్తారన్నది అనుభవజ్ఞుల మాట. ప్రజల నాడి తెలిసిన నాయకుడికి పదవి లభిస్తే పాలనమెరుగు పడు తుందని ఆయన అభిమానులు ఆశాభావం. ఈసారి మంత్రివర్గంలో అశోక్‌కు స్థానం కల్పించి పార్టీ ఆవిర్భావం నుంచి టిడిపికి కంచుకోటగా ఉన్న ఇచ్ఛాపురం నియోజకవర్గానికి చంద్రబాబు సముచిత స్థానాన్ని కల్పిస్తారని నియోజకవర్గ ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.



వైద్యం పొందుతున్న నరసింహులు

పాములు పట్టే వ్యకిని కాటేసిన పాము

టెక్కలి రూరల్: మండలంలో శుక్రవారం ఉదయం ఓ వ్యక్తి పాముకాటు గురయ్యాడు. స్థానిక ఎన్‌టిఆర్ నగర్‌కు చెందిన నరసింహులు అనే వ్యక్తి పాములు పట్టుకుని జీవనోపాధి సాగిస్తుంటాడు. ఎప్పటివలే ఒక ఇంటి వద్దకు పాము పట్టడానికి వెళ్లి పాముకాటుకు గురయ్యాడు. వెంటనే నరసింహులును టెక్కలి జిల్లా ఆస్పత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు సూచనతో శ్రీకాకుళం తరలించారు.



ధ్వంసమైన బెంచీలు

పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

మండలంలోని సింగుపురంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం ఫర్నిచర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి ధ్వంసం చేశారు, స్కూల్ ప్రధాన గేటుకు ఉన్న తాళాలు పగల గొట్టి లోపలికి వెళ్లి పైప్‌లైన్, ఆట సామాగ్రి, తరగతి గది తాళాలు పగులగొట్టి ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు.

నేడు విశ్రాంత ఉద్యోగుల సమావేశం

ప్రజాశక్తి- టెక్కలి

టెక్కలి నియోజకవర్గ విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఈ నెల 8న నిర్వహించబడునని సంఘ అధ్యక్షులు రోణంకి రామచంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల ట్యాక్స్ రిటర్న్స్, ఇకెవైసి, భవనం నిర్మాణ పనులు వంటి విషయాలపై చర్చించబడునని, నియోజకవర్గ పరిధిలోని విశ్రాంత ఉద్యోగులు సమావేశానికి హాజరు కావాలని రామచంద్రరావు కోరారు.

విద్యార్థుల ఎంపిక

టెక్కలి: మండలంలోని సీతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు విద్యార్థిని, విద్యార్థులు జాతీయ ఉపకార వేతనం మంజూరుకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తారు వేణికుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు విద్యా అవసరాల దృష్ట్యా ఏడాదికి రూ.12వేలు చొప్పున ఉపకార వేతనం మంజూరు కాబడుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

శంకర్‌ను కలిసిన వ్యాపారులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం రూరల్

ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన గొండు శంకర్‌ను శుక్రవారం తన కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్తక సంఘం హోల్‌సేల్ వ్యాపారులు కలిశారు. శంకర్‌కు వర్తకులు శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ హోల్‌సేల్ వర్తకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి- పోలాకి

మండలం తలసముద్రం గ్రామంలో భావన శ్రీనివాసరావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన పోలాకి సబ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. టోర్నమెంట్‌కు 48 టీమ్‌లు పేర్లు నమోదు చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం పెరుగు తుందన్నారు. శుక్రవారం జరిగిన మ్యాచుల్లో బోరుభద్రపై గాతలవలస విజయం సాధించగా రెండో మ్యాచ్ నరసన్నపేటపై సత్యవరం విజయం సాధించింది. ఎంపిటిసి వైకుంఠరావు, దుప్పట్ల మధు, మల్లిబాబు, శ్రీనివాసరావు, దుప్పట్ల శ్రీను, కామేష్, పోతల రమణ, దుబ్బాక గిరి, జయవర్ధన్ పాల్గొన్నారు.



నాట్యానికి ఎంపికైన కళాకారులు

పూరీ క్షేత్రంలో నాట్యానికి ఎంపిక

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

పూరి క్షేత్రంలో జగన్నాథుని సన్నిధిలో కూచిపూడి నాట్యానికి వెంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ చిన్నారులకు అరుదైన అవకాశం దక్కింది. ఈ నెల 9న పూరి దైవ క్షేత్రంలో నాట్యం చేసే అరుదైన అవకాశాన్ని భారత్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జగన్నాథ నృత్యోత్సవం అన్నపూర్ణ రంగమంచి ఆడిటోరియంలో జరుగుతున్న కార్యక్రమానికి నాట్యగురువు శృతి పట్నాయక్, అకాడమీ అధ్యక్షులు వెంకటేశ్వర పట్నాయక్ (చిన్న గురుస్వామి) దట్టి కావ్య, నీలాపు శైలు, సిల్లా పూజ, ఆశీపు శ్వేతా రాణి, బి.దీక్షిత, ఎస్. రమ్యశ్రీ, బి.నిఖిత, డి.సింధు, పల్లవ ప్రణవి, మౌనిక, మధుశ్రీలకు అవకాశం దక్కింది. భారత్ ఆర్ట్స్ యాజమాన్యం లలితారావు పర్యవేక్షణలో కార్యక్రమం జరుగు తుందని అకాడమి చైర్మన్ వేంకటేశ్వర పట్నాయక్ తెలిపారు.

మంత్రివర్గంలో చోటు కల్పించాలి

సోంపేట: మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్‌కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని మండలంలోని కొర్లం పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఫ్లైఓవర్ వద్ద జెండాలు పట్టుకొని నినాదాలు చేశారు. ప్రజలందరికీ అందు బాటులో ఉంటూ, నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేస్తున్న అశోక్‌కు మంత్రి వర్గంలో చోటు కల్పిస్తే ఉద్దానం ప్రాంతానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రామ్ బుడ్డి గణపతి, రామ్ బుడ్డి జానకిరావు, తామాడ వాసు, పెద్దింటి సోమేశ్, సంగారు ఢిల్లీ, ఉమా, పెద్దింటి చందు, పెద్దింటి ప్రతాప్, సంగారు రామ స్వామి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న నాయకులు, కార్యకర్తలు